
కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ కుమారస్వామి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ఎదగాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కుమారస్వామి జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభ సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.


ఎగ్జిబిషన్‌లో వస్తువులు చూస్తున్న మహిళలు

కళా స్కిల్స్ ఎగ్జిబిషన్‌కు ఆదరణ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా స్కిల్స్ హస్త కళా చేనేత ప్రదర్శన మహిళలను ఆకట్టుకుంటోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్స్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారి, బెంగాల్ కాటన్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశం ఉచితమని, వారం రోజుల్లో ప్రదర్శన ముగుస్తుందని నిర్వాహకులు వినోద్ నేగి తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

బాలానగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో తాగునీటి సమస్య లేకుండా చూస్తానని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ప్రజలకు హామీనిచ్చారు. ద్వారకామయి జేపీఆర్ కాలనీలో నూతనంగా తాగునీటి పైప్‌లైన్ పనులను సోమవారం జలమండలి అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జలమండలి బాలానగర్ సెక్షన్ మేనేజర్ అనిల్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు ప్రసాద్‌రాజు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ


ఓల్డుబోయినపల్లిలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్


హైదర్‌నగర్‌లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

మట్టి గణపతే మహా గణపతి

● ఉచితంగా ప్రతిమల పంపిణీ

మట్టి వినాయకులనే పూజించాలి : ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రజలను కోరారు. వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ శ్రీనివాసరావుతో కలిసి మట్టి వినాయకులను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. మట్టి వినాయకులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఇబ్రహీం, పురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్‌రావు, ఆనంద్, శోభన్, అశోక్‌రెడ్డి, కాలనీల వాసులు పాల్గొన్నారు.

మట్టి గణపతే మహా గణపతి అని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని పలువురు ప్రజాప్రతినిధులు సూచించారు. సోమవారం కూకట్‌పల్లిలోని ఆయా డివిజన్లలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఉచితంగా మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు.

మట్టి గణపతుల పంపిణీలో కార్పొరేటర్లు..

వినాయక చవితి పురస్కరించుకుని జీహెచ్ఎంసీ, హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదర్‌నగర్‌లో మట్టి వినాయకులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పంపిణీ చేశారు. అదే విధంగా ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, వివేకానందనగర్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మట్టి విగ్రహాలను పూజించి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు దోహద పడాలని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ప్రజలకు సూచించారు. సోమవారం తన నివాసంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.


ఆల్విన్‌కాలనీలో మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్


వివేకానందనగర్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ఘనంగా గణనాథుడి ఆగమన్ ర్యాలీ

కూకట్‌పల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో గణనాథుడి ఆగమన ర్యాలీలు ఘనంగా కొనసాగుతున్నాయి. ముంబయి లాంటి పట్టణాలకు పరిమితమైన గణేష్ ఆగమన్ ర్యాలీ తెలంగాణకు విస్తరించింది. సోమవారం కూకట్‌పల్లి కుమ్మరిబస్తీలోని గజానంద్ అసోసియేషన్ సభ్యులు వినాయక విగ్రహ ఆగమన్ ర్యాలీ నిర్వహించారు. తీన్మార్ నృత్యాలు, గులాల్ చల్లుకుంటూ తీసుకువచ్చారు. ఆగమన ర్యాలీలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


కూకట్‌పల్లిలో ఆగమన్ ర్యాలీలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వరరావు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 19 ఫిర్యాదులు అందాయి. అనంతరం అధికారులతో జడ్సీ సమావేశం నిర్వహించారు. అలాగే, వినాయక చవితి ఏర్పాట్లపై సమీక్షించారు. గణేష్ పండుగకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్ సూచించారు.


అధికారులతో సమీక్షిస్తున్న జడ్సీ చౌహాన్

వీధి దీపాలు వెలిగేలా చూడండి

● అధికారులను కోరిన కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్‌లోని ప్రతి కాలనీలో వీధి దీపాలు వెలిగేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ కోరారు. మూసాపేట డివిజన్‌లోని పలు కాలనీలో సోమవారం ఆయన పర్యటించారు. కాలనీలోని సమస్యలపై ఆరా తీశారు. జనతానగర్, వడ్డెర బస్తీ, చైతన్య బస్తీతో పాటు పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు కార్పొరేటర్‌కు తెలిపారు. స్పందించిన ఆయన వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. వీధి దీపాలు అవసరమున్న చోట వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణాయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ లక్ష్యాలను ఎంచుకోండి: సినీ నిర్మాత సురేశ్‌బాబు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు స్మార్ట్ (సింపుల్, మిజరబుల్, రియలిస్టిక్) లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రముఖ సినీ నిర్మాత డి.సురేశ్ బాబు పిలుపునిచ్చారు. వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత సురేశ్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, డైరెక్టర్ చెన్నకేశవ రావు, మాజీ అధ్యక్షుడు డీఎన్ రావు, అకడమిక్ డీన్ శివనారాయణ, స్టూడెంట్స్ డీన్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు హరీష్‌చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న సినీ నిర్మాత సురేశ్‌బాబు, కళాశాల డైరెక్టర్లు



సెలూన్‌ను ప్రారంభిస్తున్న జబర్దస్త్ వర్ష

అందం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది

బంజారాహిల్స్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): అందం ఆనందంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని జబర్దస్త్ వర్ష అన్నారు. కొండాపూర్ రాఘవేంద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన మానియా ది సెలూన్ 79వ ఫ్రాంచైజీని కో-ఫౌండర్ ఉదయ్‌కుమార్ కొనేరు, ఫ్రాంచైజీ భాగస్వామి గౌతమి సూర్య శ్రీపతి, నరేన్ గ్రూప్ చైర్మన్ నరేంద్రనాథ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ష మాట్లాడుతూ ఒకప్పుడు ఎంతో ఖరీదైన బ్యూటీ సేవలు ఇప్పుడు ప్రతీ ఒక్కరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. ఫ్రాంచైజీ భాగస్వామి గౌతమి సూర్య శ్రీపతి మాట్లాడుతూ "మానియా సెలూన్‌లో గ్రూమింగ్, హెయిర్‌కట్, కలరింగ్, హెయిర్ ట్రీట్‌మెంట్స్, హెయిర్‌కేర్, స్కిన్‌కేర్, బాడీకేర్, మేకప్ వంటి అన్ని రకాల బ్యూటీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఆధునిక సదుపాయాలతో సెలూన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కో-ఫౌండర్లు ఉదయ్‌కుమార్ కొనేరు, పీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మానియా బ్రాండ్‌ను త్వరలో విస్తరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నిర్వాహకుడు సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించండి : డీసీ

చందానగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని చందానగర్ మునిసిపల్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 8 ఫిర్యాదులు వచ్చాయి. అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని, రోడ్లపక్కన టీస్టాల్, ఫుడ్ కోర్టుతో ఇబ్బందులు పడుతున్నామని, చందానగర్ డివిజన్ సిటిజన్ కాలనీలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలని, భవానీపురం వీకర్ సెక్షన్‌లో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని, ఉషోదయ కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ రవి, డీఈ దుర్గప్రసాద్, ఎంటమాలజిస్ట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై..

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి సర్కిల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై పలువురు ఫిర్యాదు చేశారు. కొండాపూర్, గచ్చిబౌలి, నల్లగండ్ల, అంజయ్యనగర్ నుంచి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అండర్ బ్రిడ్జిలో వరద నీరు తొలగింపు



ఇటీవల కురిసిన వర్షాలకు చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన వరద నీటిని మోటార్‌తో తొలగిస్తున్న హైడ్రా సిబ్బంది

- చందానగర్, ఆంధ్రజ్యోతి



హైదర్‌నగర్‌లో వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్ డివిజన్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి



ఎన్టీఆర్‌నగర్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

మట్టి వినాయకులను పూజిద్దాం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఎండీ ఇబ్రహీం, పురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జోగిపేట భాస్కర్, అష్రాఫ్ పాల్గొన్నారు.

హైదర్‌నగర్: వినాయక చవితిని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ, హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదర్‌నగర్‌లో మట్టి వినాయకులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వివేకానందనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి విగ్రహాలను పంపిణీ చేశారు.

రాయదుర్గం: ఎన్టీఆర్‌నగర్‌లో బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కాలనీవాసులకు విగ్రహాలను పంపిణీ చేశారు.

చందానగర్‌కు 5వేల విగ్రహాలు

చందానగర్: పర్యావరణ పరిరక్షణకు జీహెచ్ఎంసీ పూనుకుంది. ఐదువేల మట్టి వినాయక విగ్రహాలను చందానగర్ సర్కిల్‌కు అందజేసింది. ఒక్కో డివిజన్‌లో 1,500 విగ్రహాలను మంగళవారం పంపిణీ చేస్తామని డీసీ శశిరేఖ తెలిపారు.



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న శ్రీరాంనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్

శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో..

గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో కాలనీ సంక్షేమ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలి : డీసీ

గచ్చిబౌలి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీసీ ప్రశాంతి సూచించారు. సోమవారం జోనల్ కార్యాలయంలో భాగ్యనగర్ ఉత్సవ కమిటీతో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని కమిటీ నాయకులు డీసీ దృష్టికి తీసుకెళ్లారు. డీసీ మాట్లాడుతూ విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పికెల్‌బాల్ విజేత మహేశ్వరి



పతకాలతో క్రీడాకారులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ఓపెన్ పికెల్‌బాల్ చాంపియన్‌షిప్ సింగిల్స్‌లో మహేశ్వరి విజేతగా నిలిచింది. మాదాపూర్‌లో మూడురోజులుగా జరుగుతున్న ఈ పోటీలు సోమవారం ముగిశాయి. పోటీల్లో 500మందికి పైగా తలపడగా సింగిల్స్ ఫైనల్‌లో వృషాలిపై మహేశ్వరి, పురుషుల సింగిల్స్‌లో సమీర్‌పై కుల్దీప్ నెగ్గారు. మిక్స్‌డ్‌లో వంశీ-ఇషా జోడీ టైటిల్ దక్కించుకుంది.

కృష్ణ ఎన్‌క్లేవ్‌లో సమస్యలను పరిష్కరించాలి

మియాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కృష్ణ ఎన్‌క్లేవ్‌లో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, కృష్ణచారి, బాబు, వీరేందర్, బీవీఎస్ ప్రసాద్, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, సురేందర్ నాథ్, గోపాల్‌రావు తదితరులు ఉన్నారు.

నిథమ్‌లో రక్తదాన శిబిరం

రాయదుర్గం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో సోమవారం నిమ్స్ ఆస్పత్రి, బ్రహ్మకుమారీస్ సంయుక్తాధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేశారు. బ్రహ్మకుమారీస్ సిస్టర్ సాక్షి బృందం రక్తదానం చేసిన వారిని అభినందించింది. డాక్టర్ రఫాత్, డాక్టర్ ఎస్.యాదగిరి పాల్గొన్నారు.

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత

రాయదుర్గం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం ఉద్రిక్తత నెలకొంది. వినాయక్‌నగర్ హాస్టల్‌లో గదుల ఖాళీ విషయంలో బిల్డింగ్ యజమానులు, హాస్టల్‌లో ఓనర్స్ మధ్య గొడవ జరిగింది. హాస్టల్‌ను ఖాళీ చేయకపోవడంతో భవన యజమాని కోర్టును ఆశ్రయించాడు. అద్దెకున్న వారిని ఖాళీ చేయించాలని భవన యజమానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో సోమవారం మధ్యాహ్నం హాస్టల్‌ను ఖాళీ చేసేందుకు మధ్యాహ్నం యజమాని రాగా హాస్టల్ నిర్వాహకుడు కొంతమందితో కలిసి వచ్చిదాడికి యత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. పోలీసులు ఇరువర్గాలను స్టేషన్‌కు తరలించారు. రెండు వర్గాల వారు స్టేషన్ ఆవరణలోనే ఒకరిపై ఒకరు దాడికి దిగడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు.



కార్యక్రమంలో పాల్గొన్న సినీనిర్మాత సురేశ్‌బాబు, వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాల డైరెక్టర్లు, విభాగాధిపతులు

స్మార్ట్ లక్ష్యాలను ఎంచుకోండి

- ఇంజనీరింగ్ విద్యార్థులకు సినీనిర్మాత డి.సురేశ్‌బాబు పిలుపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు స్మార్ట్ (సింపుల్, మిజరబుల్, రియలిస్టిక్) లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రముఖ సినీనిర్మాత డి.సురేశ్‌బాబు పిలుపునిచ్చారు. వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, డైరెక్టర్ చెన్నకేశవరావు, మాజీ అధ్యక్షుడు డీఎన్ రావు, అకడమిక్ డీన్ శివనారాయణ, స్టూడెంట్స్ డీన్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు హరీష్‌చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబును మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సమావేశమై పలు అభివృద్ధి పనులకు జీహెచ్ఎంసీ నిధుల నుంచి రూ.25 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. త్వరతగతిన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వెంటనే నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు సూచిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీశైలంగౌడ్ తెలిపారు. మంత్రిని కలసిన వారిలో జిమ్మి దేవేందర్ ఉన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను విభజించాలి



రిజిస్ట్రేషన్, స్టాంపుల ఇనిస్పెక్టర్ జనరల్‌కు వినతి పత్రం అందిస్తున్న మల్లారెడ్డి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు అనుగుణంగా కార్యాలయాలను ఏర్పాటు చేయాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి తెలంగాణా రిజిస్ట్రేషన్, స్టాంపుల ఇనిస్పెక్టర్ జనరల్‌కు వినతి పత్రం అందచేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రెండు జంట సర్కిళ్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. ప్రస్తుతం సూరారంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కూర్చోవడానికి కూడా స్థలం, పార్కింగ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన రిజిస్ట్రేషన్‌లకు అనుగుణంగా కార్యాలయాలను విభజించాలని కోరారు.



ఎమ్మెల్యేను కలిసిన బ్యాంక్‌కాలనీ నూతన కమిటీ సభ్యులు

కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషిచేయాలి : కేపీ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో ఉంటూ, కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని బ్యాంక్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని కాలనీ వాసులు ఆదివారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. అధ్యక్షునిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణకుమార్‌గౌడ్, సలహాదారునిగా సర్వేశ్వరరావు, జగదీశ్వరరావు, ఉపాధ్యక్షునిగా జీ.మల్లేశం, రమేష్, జాయింట్‌సెక్రెటరీ శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, కోశాధికారిగా పి.శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా బసంత్, శ్రీనివాస్‌రెడ్డి మరికొంతమందిని ఎన్నుకున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



మేడ్చల్ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు



నిజాంపేట మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలికి వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ బృందం



డీసీ మల్లారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న సురేందర్‌రెడ్డి

నిజాంపేట్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇందిరమ్మకాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనకాల ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/ 15 లో ఉన్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందరరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై బాచుపల్లి తహసీల్దార్, ఆర్ఐ మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని అదనపు కలెక్టర్‌కు వివరించారు.

ఎందుకు చర్యలు తీసుకోరు?

నిజాంపేట్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూముల్లో అక్రమ అనుమతులపై ఎందుకు చర్యలు తీసుకోరని ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలని కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానికులు మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం అందజేశారు.

ప్రజావాణిలో 18 ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 7, విద్యుత్ విభాగానికి, రెవిన్యూ విభాగాలకు ఒక్కో దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 4, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 2, యూబీడీ, పారిశుధ్యం, రెవిన్యూ విభాగాలకు ఒక్కో దరఖాస్తు వచ్చిందని డీసీ మల్లారెడ్డి వెల్లడించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరలోనే పరిష్కారం చూపుతామని డీసీలు తెలిపారు.

జలమండలిలో 4 ఫిర్యాదులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీకాలనీ జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో పలువురు వారి సమస్యలను అధికారులకు వివరించి వినతి పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రాంతంలో నీటిబిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, నీరు సరిగా రావడం లేదని వివిధ కాలనీల ప్రజలు జీఎం. మాధవిని కోరారు.

అదృశ్యమైన బాలిక క్షేమం



బాలికను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

జీడిమెట్ల, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ తులసీనగర్‌లో సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలికను పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. బాలికను పెంచుకుంటున్న వారికి క్షేమంగా అప్పగించారు. సిఐ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం... గుడివాడ పట్టణానికి చెందిన ఓంకార్, ఇందిరా భార్యాభర్తలు. వీరికి చెరుకుచర్ల యశశ్వని(8) అనే కూతురు ఉంది. గత ఏప్రిల్‌లో తల్లి ఇందిర మృతి చెందింది. బాలికను తాము చదివిస్తామని, తులసీనగర్‌లో ఉంటున్న రాజేశ్వరి అనే మహిళ నగరానికి తీసుకు వచ్చింది. ఈమె గుడివాడలో వీరి ఇంటిపక్కనే ఉంటుంది. యశశ్వనిని 3వ తరగతిలో చేర్పించింది. తండ్రిపై బెంగపెట్టుకున్న బాలిక అక్కడ ఉండటం ఇష్టలేక సోమవారం ఉదయం అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంటి తలుపు తెరుచుకుని బయటకు వెళ్లిపోయింది. రాజేశ్వరి జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు 10టీంలను ఏర్పాటు చేసి డీసీపీ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో సీసీ పుటేజ్‌ల ఆధారంగా గాలించారు. శ్రీనివాస్‌నగర్‌లోని ఓ బస్టాప్ వద్ద ఉన్న బాలికను గుర్తించి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పార్కు కబ్జాను అరికట్టాలి : సురేష్‌రెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో ప్రజల సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించడానికి ఏర్పడిన ఒక వేదిక ప్రజావాణి అని, కానీ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసినా పరిష్కరించే దిశగా చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని సుభాష్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు. అధికారుల అలసత్వం వల్ల ప్రజావాణికి విలువ లేకుండా పోతోందని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కక్ష్య సాధింపుకు దిగుతున్నారన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా సూరారంకాలనీ రాంలీలా మైదానం వద్ద గల చాచా నెహ్రూ పార్కు కబ్జాకు గురికాకుండా చూడాలని గతంలో ప్రజావాణిలో ఇచ్చిన వినతి పత్రంపై ఇప్పటికీ స్పందన లేదని మండిపడ్డారు.

108లో డెలివరీ.. తల్లీ, బిడ్డ క్షేమం



డెలివరీ చేసిన అనంతరం బిడ్డను చూపుతున్న సిబ్బంది

జీడిమెట్ల, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : జగద్గిరిగుట్టకు చెందిన పూనం దేవి(27) అనే మహిళకు సోమవారం పురిటినొప్పులు ఎక్కువగా కావడంతో 108 సిబ్బంది శ్రీకాంత్, ముని అంబులెన్సులోనే డెలివరీ చేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు.

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు మట్టి వినాయకుడినే పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను మంగళవారం ఉదయం 10గంటలకు కార్యాలయం వద్ద అందచేయనున్నట్టు ఆయన తెలిపారు.

స్మార్ట్ టార్గెట్స్‌ను ఎంచుకోండి

ఇంజనీరింగ్ విద్యార్థులకు సినీనిర్మాత సురేశ్‌బాబు సూచన



కార్యక్రమంలో సురేశ్‌బాబు, వేదికపై కళాశాల డైరెక్టర్లు, విభాగాధిపతులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం తమ బీటెక్ డిగ్రీల కోసమే పరిమితం కాకుండా, స్మార్ట్ (సింపుల్, మిజరబుల్, రియలిస్టిక్) లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రముఖ సినీనిర్మాత డి.సురేశ్‌బాబు పిలుపునిచ్చారు. నగరశివారులోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సురేశ్‌బాబు మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే క్రమంలో సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. కళాశాల కార్యదర్శి కోడె దుర్గప్రసాద్ మాట్లాడుతూ.. స్నేహితుల, ఆచార్యుల సహాయం అడగడం బలహీనత కాదని, అది బలమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ చెన్నకేశవ రావు, కళాశాల మాజీ అధ్యక్షుడు డీఎన్‌రావు, అకాడమిక్ డీన్ శివనారాయణ, స్టూడెంట్స్ డీన్. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర ప్రసాద్, కోశాధికారి అజయ్ నార్నే, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

జీడిమెట్ల, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి విభాగ్, మేడ్చల్ జిల్లా, చింతల్‌నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, స్కాలర్‌షిప్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రియాంక, లక్ష్మీ, ప్రసన్న, జ్యోతి పాల్గొన్నారు.

జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం

షాపూర్‌నగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం(టీయూడబ్ల్యూజే) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజు అన్నారు. సోమవారం సూరారం డివిజన్‌లోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బాల్‌రాజ్ మాట్లాడుతూ, సంఘం పటిష్టత కోసం సభ్యులు సమైక్యంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండేళ్లుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరు సభ్యులుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

అదుపుతప్పిన ప్రైవేట్‌బస్సు.. ఒకరికి గాయాలు

జీడిమెట్ల, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్ సోమవారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ పరిశ్రమ బస్‌డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సు నడిపి బీభత్సం సృష్టించాడు. ఈ సంఘటనలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తిని బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం... ఖాజిపల్లి ప్రాంతంలోని ఆర్‌డీపీఎల్ పరిశ్రమకు కార్మికులను తరలిస్తున్న బస్సు సోమవారం తెల్లవారుజామున డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆదర్శ్‌బ్యాంక్ పక్కన ఉన్న నాలాలోకి వెళ్లింది. ఈ ఘటనలో ఓ ద్విచక్రవాహన దారుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసునమోదు చేసుకుని, బస్సును స్వాధీనం చేసుకున్నారు.